**బిజెపి పార్టీ గెలుపు తథ్యం**

**ఈటల రాజేందర్ 02**





# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 05 ఏప్రిల్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08




- తాగుడుకు బానిసలై పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు
- రోజూ రాత్రుళ్లు విద్యార్థుల మధ్య గొడవలు
- పట్టించుకోని ప్రిన్సిపల్, నిర్లక్ష్యంగా వార్డెన్

# విద్యార్థుల భవిష్యత్.. మద్యం మత్తులో చిత్తు

**మంచిర్యాల ప్రతినిధి ఎప్రిల్ 4 (నినాదం న్యూస్) :** పర్యవేక్షణ కరువైతే విద్యార్థులు సైతం మందుబాబులుగా మారుతారనేదానికి బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల మచ్చుతునకగా నిలిచింది. తరగతిగదుల్లో చక్కగా పాఠాలు విని పరీక్షలు రాయాల్సిన సదరు విద్యార్థుల భవిష్యత్తు దినదినం ప్రశ్నార్థకంగా మారుతోంది.

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం అర్ధరాత్రి కొంతమంది విద్యార్థులు మద్యం మత్తులో గొడవపడ్డారు. కళాశాలలో రాత్రివేళ హాస్టల్ వార్డెన్, వాచ్ మెన్ లు లేకపోవడంతో విద్యార్థులు నిత్యం మద్యం సేవిస్తూ గొడవలకు దిగుతున్నారు. కళాశాల హాస్టల్ కి వచ్చి గొడవలకు పాల్పడుతున్న సంఘటనలు రోజూ దర్శనమిస్తున్నాయని కాలనీవాసులు చెబుతున్నారు. తల్లిదండ్రులు తమ విద్యార్థుల భవిష్యత్తు ఎంతో గొప్పగా ఉండాలని ఆశయంతో విద్యార్థులను కళాశాల హాస్టల్ లో ఉంచి చదివిస్తున్నారు. యాజమాన్యం,ఉపాధ్యాయులను నమ్మి కళాశాలకు పంపిస్తుంటే కళాశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయుల పర్యవేక్షణ లోపంతో విద్యార్థులు చెడిపోతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.గతంలో ఇదే పాలిటెక్నిక్ కళాశాలలో కొంతమంది విద్యార్థులు గంజాయికి బానిసలై కళాశాలలోని తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసినట్లు అందరికీ తెలిసిన సమాచారమే.కేవలం కళాశాల క్లాస్ రూంలో కేక్ కట్ చేసినందుకు వైష్ణవి అనే విద్యార్థినిని తీవ్ర పరుష పదజాలంతో హెచ్ ఓ డి,క్లాస్ టీచర్లు దూషించినందుకు ఆమె ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందడంతో కళాశాల విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు.మరి కళాశాలలోని హాస్టల్ విద్యార్థులను పర్యవేక్షించాల్సిన హెచ్ ఓ డి,వార్డెన్, ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారని తోటి విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు.కళాశాల హాస్టల్ పర్యవేక్షణ కరువడంతో ఎంతో భవిష్యత్తు కలిగిన విద్యార్థులు మద్యం,గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అనేక ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.ఈ విషయమై సంబంధిత ఉన్నతాధికారులు పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## హైదరాబాద్ భిన్న సంస్కృతులకు నిలయం

### ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో మైనారిటీ నాయకులు ఇబ్రహీం ఖాన్ అధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద, కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరం విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమని అన్నారు. ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా నెల రోజులపాటు ఉపవాస దీక్షలు నిర్వహిస్తూ ఆ అల్లాను కొలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన మైనారిటీ సోదరులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ విద్యార్థులకు అరుదైన అవకాశం




కోదాడ,ఏప్రిల్ 4 (నినాదం న్యూస్): కోదాడ విద్యార్థులకు సన్రైజర్స్ ఐపీఎల్ హైదరాబాద్ క్రికెట్ టీం ప్లేయర్ లతో కలిసి మాట్లాడే అరుదైన అవకాశం దొరికింది. స్థానిక తేజ టాలెంట్ లో 8వ తరగతి చదువుతున్న తవిడిశెట్టి రామ శివ చరణ్, జయ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న కుంచపర్తి సురేందర్ లకు సెంచరీ మ్యాట్రెస్ డీలర్ మధు ఎలక్ట్రానిక్స్ ద్వారా వారికి ఈ అవకాశం దొరికింది. రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఓ హెూటల్లో ఈ ఇద్దరు ఆ జట్టు సభ్యులను కలవనున్నారు.

## ఇంటి పన్ను చెల్లింపుపై 5% తగ్గింపు



**ఆర్మూర్, ఏప్రిల్ 4( నినాదం న్యూస్)** ఆర్మూర్ మున్సిపల్, పరదిలోని నివాసముంటున్న ప్రజలకు ఆర్మూర్ మున్సిపాలిటీ పట్టణ ప్రజలకు ఒక శుభవార్త తెలిపింది పట్టణంలోని ఇంటి పన్ను చెల్లింపు పైన ఐదు శాతం తగ్గింపు చేస్తున్నట్లు ప్రకటించింది అది తేదీ ఏప్రిల్ 1/04/2024 నుండి30/04/2024. వరకు చెల్లించే వారికి మాత్రమే అని ఇది చక్కని అవకాశం కల్పిస్తున్నట్లు పట్టణ ప్రజలు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకొని ఇంటి పన్నులు చెల్లించాలని ఆర్మూర్ పట్టణ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ వన్నెల దేవి లావణ్య శ్రీనివాస్, కమిషనర్ రాజు వేరువేరు ప్రకటనల లో తెలిపారు.

## మృతి చెందిన వ్యక్తులకు నాయకుల నివాళులు



**కోదాడ,ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** కోదాడ మండలం గుడిబండ లో గుండెపోటు తో ఎరగని గాంధీ, క్యాన్సర్ తో మహమ్మద్ గౌస్ లు మృతి చెందారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డిలు మృత దేహాన్ని గురువారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండలపు శేషు, దేవాలయ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ ఎండి రఫీ ,సైదులు, నాగరాజు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

**చలివేంద్రాన్ని ప్రారంభించిన సొంటిరెడ్డి పున్నారెడ్డి**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)** : వేసవిలో బాట సారిలు వాహనదారుల దాహార్తి తీర్చుటకు దాతలు ముందుకు వచ్చి రహదారుల వెంట చలివేంద్రాలని ఏర్పాటు చేయాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. గురువారం 125 డివిజన్ గాజులరామారం శ్రీరామ్ నగర్ "ఏ" చౌరస్తాలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించుటకు ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించారు. సుంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ రోజురోజుకీ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తారస్థాయికి చేరుతున్నాయని ప్రతి ఒక్కరూ సాధ్యమైనంత వరకు ఎక్కువగా నీరు తాగి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దండే రాజు, హర్భజన్ సింగ్, రాజారెడ్డి ,మహమ్మద్ అన్వర్, సంజయ్ కుమార్. తిరుపతి యాదవ్ ,నర్సింగ్ రావు , అమర్నాథ్ , మహేందర్ , ప్రకాష్ , గడ్డం వెంకటేష్ సాయి కృష్ణ మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## ప్రేయర్ పవర్ చర్చ్" ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, ఎంపీ అభ్యర్థి రాగిడి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో పాస్టర్ జాకబ్స్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ప్రేయర్ పవర్ చర్చ్ ప్రార్థన మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో నియోజకవర్గం లోని అన్ని ప్రార్థన మందిరాల అభివృద్ధికై ఎన్నో నిధులు వెచ్చించి అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఉన్నారు. అనంతరం పాస్టర్లు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు చేపట్టిన ప్రతి పనిలో ఆ యేసు ప్రభు దీవెనలు సంపూర్ణంగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిషె శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, గోవర్ధన్ రెడ్డి, సుంకరి చందు ముదిరాజ్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

### మల్కాజ్గిరి తో పాటు 400 పార్లమెంటు స్థానాలలో

# బిజెపి పార్టీ గెలుపు తథ్యం: ఈటల రాజేందర్





ఆల్వాల్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్): మల్కాజ్గిరిలో రోడ్‌షోలో పాల్గొన్న ప్రధాని మోదీ.. దేశంలోని లోక్‌సభ స్థానాలలో 400 సీట్లు గెలవడం ఖాయమని, అందులో మల్కాజ్‌గిరి తప్పకుండా ఉంటుందని మల్కాజ్గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గురువారం కంటోన్మెంట్ పరిధి లాల్ బజార్‌లో అల్పాహారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల క్యాండిడేట్స్ గత ఐదేళ్లుగా ఇప్పటి వరకూ ఈ ప్రదేశాలకు రాలేదని, ఈ విషయం మీకం దరకూ తెలుసునన్నారు. ఇక్కడ ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరిగినా అవన్నీ కేంద్రప్రభుత్వం చేసినవేనని, ప్రధాని మోదీ పేదల కష్టాలు స్వయంగా అనుభవించారని తెలిపారు. మనదేశం చంద్రుడ్ని తాకుతోంది, కానీ దేశ మహిళలకు కనీసం టాయిలెట్లు కూడా లేని పరిస్థితి ప్రధానిని కలచి వేసిందన్నారు. వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి దేశవ్యాప్తంగా మహిళలకు స్వచ్ఛభారత్ మిషన్ పేరుతో టాయిలెట్లు కట్టించారని, పేదలకు ఎలాంటి అకౌంట్లు లేని స్థితి నుండి ప్రతీ ఒక్కరికీ ఉచితంగా ధన్ జన్ యోజన ద్వారా జీరో బ్యాంకు ఎకౌంట్లు తెరిపించిన ఘనత మోదీదేనని వెల్లడించారు. నేడు ప్రతీ చిన్న వ్యాపారి వద్దా ఫోన్ పే, గూగుల్ పే వంటివి ఉన్నాయంటే అది మోదీ చలవేనని, నేడు పెద్ద పెద్ద దేశాలైన అమెరికా వంటి దేశాలు సైతం డిజిటల్ ట్రాన్సాక్షన్స్ అమలు చేయాలంటే పదేళ్లు పట్టిందని, కానీ భారత్‌లో కేవలం మూడేళ్లలో దానిని ప్రధాని మోదీ సాధించారని స్పష్టం చేశారు. అయోధ్య శ్రీరామమందిరం ధ్వంసం తర్వాత తిరిగి నిర్మించబడుతుందని ఎవ్వరూ కలలో కూడా అనుకోలేదని, అలాంటి అసాధ్యమైన పనిని కేవలం మూడేళ్లలో సాధించారని పేర్కొన్నారు. గతంలో ప్రపంచంలో అమెరికా ప్రెసిడెంట్ మాత్రమే బలమైన నేతగా గుర్తించబడ్డారు. కానీ నేడు ప్రపంచంలో బలమైన నేత ఎవరనే సర్వే చేస్తే భారత ప్రధాని నరేంద్రమోదీ పేరే ప్రముఖంగా వినిపిస్తోంద న్నారు. నేడు మేకిన్ ఇండియా పేరుతో మొబైల్స్ మొదలుకొని, ఆపరేషన్ పరికరాలు, మిస్సైల్స్, రాకెట్లతో సహా భారత్‌లో రూపొందించబడుతు న్నాయని, కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు వేల సంఖ్యలో మరణిస్తుంటే, ఇతర దేశాల నేతలు మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్నారు. కానీ ప్రధాని మోదీ భారత ప్రజల్లో ధైర్యం నింపి, ప్రజలందరికీ ఉచితంగా ఆహారం అందించారని వ్యక్తం చేశారు. దేశప్రజ లందరికీ ఉచితంగా వ్యాక్సిన్ అందించారని, కరోనా నుండి వేగంగా కోలుకున్న దేశంగా భారత్ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. అందుకే మన పార్లమెంట్ నియోజక వర్గంలో 38 లక్షల మంది ప్రజలు ఆలోచించండని, నాడు కరోనా కాలంలో ధైర్యంగా పేషంట్ల వద్దకు వెళ్లి పరామర్శించిన మంత్రిని నేనే కావచ్చని చెప్పారు. మన మల్కాజ్గిరికి కావలసిన సకల సౌకర్యాలు కేంద్రప్రభుత్వం ద్వారా సాధిస్తానని ప్రమాణం చేస్తున్నాని, ఈ ప్రదేశంలో అన్ని సంఘాల నుండి వచ్చిన ప్రజలందరికీ ఇదే విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఒక దీపం వేల దీపాలను వెలిగించినట్లు, ఒకరు పదిమందికీ ఈ విషయంలో ఉత్తేజం చేస్తే అందరూ బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఒక దేశం ఒకే చట్టాన్ని తీసుకువచ్చిన వ్యక్తి నరేంద్రమోదీ మాత్రమేనని. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇలాంటి ప్రధానిని చూడడం ఇదే ప్రథమంమని దేశ ప్రజలు అంటున్నారన్నారు. యువత అందరూ మోదీని మళ్లీ ప్రధానిగా కోరుకుంటున్నారని, ఇతర దేశాల నుండి కూడా ప్రధాని మోదీని సాదరంగా ఆహ్వానిస్తున్నారని, రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో కానీ, ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధంలో కూడా ప్రధాని మోదీ సలహాలను వారు కోరుకుంటున్నారని వివరించారు. మొట్టమొదటి సారి యూఏఈలో హిందూ దేవాలయాన్ని ఏర్పాటు చేసింది ప్రధాని మోదీయేనని, మీఇళ్లకు బీజేపీ కార్యకర్తలు రాకపోయినా, మీకు పోలింగ్ బూత్‌ల సమాచారం ఇవ్వకపోయినా.. కానీ నేడు ప్రతీ ఇంట్లో మోదీ అభిమానులున్నారని, వారే బీజేపీకి ప్రచార కర్తలుగా మారారన్నారు. ఎవరెన్ని చెప్పినా ఈ పార్లమెంట్ ఎలక్షన్లలో బీజేపీకే ఓటేస్తామని చెప్తున్నారని, మరోసారి ప్రధాని మోదీని ఇష్టంగా గెలిపించుకుంటామని నినాదాలు చేస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చేరిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు

**కుత్బుల్లాపూర్ లో టిఆర్ఎస్ పార్టీకి మరో పెద్ద షాక్.**

**కుత్బుల్లాపూర్ ఖాళీ అవుతున్న కారు నేతలు.**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిని కొనసాగించుట కొరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వారి నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి వారి సమక్షంలో, మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కుత్బుల్లా పూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన మంత్ రెడ్డిల ఆధ్వర్యంలో మేయర్ దంపతులు కొలను నీలా గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. మేయర్ దంపతుల తోపాటు ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు చిట్ల దివాకర్,ఇంద్రజిత్ రెడ్డి, ఊటుకూర్ సురేష్ రెడ్డి,రాజేశ్వరీ చౌదరీ, వెంగయ్య చౌదరీ, గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్,ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్,ఆవుల జగదీష్ యాదవ్,కో ఆప్షన్ సభ్యురాలు వాణి స్టీఫెన్ పాల్,సీనియర్ నాయకులు,యువ నాయ కులు,మహిళా నాయకులు,కార్యకర్తలు అభిమా నులు వందలాదిగా తరలివెళ్లి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మేయర్ దంపతులతో పాటు కార్పొరేటర్ లు, కోఆప్షన్ సభ్యులు పలువురు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం తో కారు పార్టీ ఖాళీ అవుతుందని పార్టీ ముఖ్య నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెంట్ ఎన్నికల వేళ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కారు పార్టీ ఖాళీ అవుతుండడంతో పార్లమెంట్ ఎన్ని కల పరిస్థితి అభ్యర్థి విజయం ఎలా ఉం టుందో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో ఎంఎల్ఏ కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,టీపీసీసీ జెనరల్ సెక్రెటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి,నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షు రాలు ఇందిరా, ఇతర ముఖ్య నాయకులు పాల్గొ న్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో యువ నాయకులుకోలన్ అభిషేక్ రెడ్డి,మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,సీనియర్ నాయకులు తలారి సాయి ముదిరాజ్,మహేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి,సుబ్బారెడ్డి,నాగమల్లేష్, సురేందర్, ఆయా డివిజన్ అధ్యక్షులు,అనుబంధ కమిటీల సభ్యులు,ముఖ్యనాయకులు, కాంగ్రెస్‌లో చేరారు.

# తుక్కుగూడ బహిరంగ సభకు భారీగా తరలి రండి
# కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్) :** ఏప్రిల్ 6వ తేదీ శనివారం జరగనున్న ఛలో తుక్కుగూడ "జన జాతర" బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు విచ్చేసి ఎన్నికల మానిఫెస్టోని విడుదల చేయనున్నారు. ఈ సభను విజయవంతం చేసేం దుకు గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లో గల విన్ ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నేతలతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ 6న జరగబోయే తుక్కుగూడ "జన జాతర" బహిరంగ సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని ప్రతి డివిజన్, మున్సిపాలిటీ, కార్పొరేషన్ల నుండి అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయ వంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో సమావేశానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి, "ఏ" బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, బండి శ్యామ్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు, డివి జన్ అధ్యక్షులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాం గ్రెస్ నాయకులు, ఎన్నా ఎస్ యు ఐయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాగులు వంకలు దాటుతూ సైతం
# విధులు నిర్వర్తిస్తున్న ఎంపీఓ శ్రీనివాస్



**ఆళ్లపల్లి ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)** ఆళ్లపల్లి మండలంలోని ఐసోలేషన్ గ్రామాలైన బండారుగూడెం, దట్టమైన అడవి, వాగులు వంకలు దాటుకుంటూ సైతం రహదారి లేని మార్గం బూసరాయి గ్రామాలను మండుటెండలను సైతం లెక్కచేయకుండా ఆయా గ్రామాల్లోని ప్రధానంగా నీటి ఎద్దడి నివారణకు. తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. ఉదయం నుండి సాయంత్రం వరకు విస్తృతంగా మండల పంచాయతీ అధికారి బత్తిన శ్రీనివాసరావు ఆయా పంచాయతీ కార్యదర్శులను గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయం పరుచుకుంటూ వారిని వెంటబెట్టుకొని గ్రామాలను పరిశీలించారు బూసరాయి హ్యాబిటేషన్లో మొత్తం 38 గృహాలలో 170 మంది గొత్తికోయలు హ్యాబిటేషన్లో ఉంటున్నారని వీరిలో 62 మంది ఓటర్లు 55 మంది పిల్లలు ఉంటున్నారు. ఆ గ్రామంలో ప్రజలు సుమారు 15, 20 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారని మండల పంచాయతీ అధికారి విన్నవించారు అంతేకాకుండా వీరిలో అందరికీ రేషన్ కార్డు లేవని ఆధార్ కార్డులు కొందరికి మాత్రమే కలవని ఈ గ్రామాన్ని మొట్టమొదటిసారిగా ఒక మండల పంచాయతి అధికారి తమరి సందర్శించారని గతంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ గ్రామాన్ని సందర్శించడం జరిగిందని గ్రామంలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల గురించి గ్రామ పెద్ద లింగయ్య వివరించారు. ఈ ఐసోలేషన్ గ్రామంలో గ్రామానికి అది కొద్ది దూరంలో రెండు బావులు ఒక చిన్న ఊర చెలిమిని మండల పంచాయతీ సందర్శించడం జరిగినది ఒక బావి వద్ద గ్రామస్తులు స్నానాలు ఆచరించడం జరుగుతుందని మరొక భావి వద్ద ఆ నీటిని గృహంలోకి వాడుకొనుటకు మీరు ఉపయోగపడుతుందని మరొక చిన్న చెలిమి తాగునీరుకి ఉపయోగిస్తున్నామని మండల పంచాయతీ అధికారి విన్నవించారు గ్రామ ప్రజలతో ఇప్పటివరకు ఎప్పుడైనా వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొన్నారా ఒకవేళ నీరు అందని యెడల మీ పరిస్థితి ఏమిటి అని గ్రామ ప్రజలను అడిగి తెలుసుకుంటూ జరిగింది ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఇప్పటివరకు ఏ వేసవికాలంలో కూడా నీటి ఎద్దడి ఏర్పడలేదని తెలియజేశారు.

గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఈ గ్రామాన్ని సందర్శించడం జరిగిందని ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న మండల పంచాయతీ అధికారి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ గ్రామంలో హ్యాండ్ పంపు అవకాశం లేదని ఎందుకంటే ఈ గ్రామానికి బోర్ వేయుటకు వచ్చేటటువంటి వాహనానికి రహదారి సౌకర్యం లేదని. సుమారు నాలుగు ఐదు వాగులు. వంకలు దాటి గుట్టల మధ్య నుండి రావలసి వస్తుందని కేవలం ట్రాక్టర్ మాత్రమే అతి జాగ్రత్తగా ఈ గ్రామానికి వచ్చే అవకాశం ఉందని అందువలన బోర్ వెయ్యలేకపోతున్నామని తెలియజేసి ఉన్నారు ఈ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించుటకు అటవీ శాఖ అనుమతులు అవసరమని అదే మా పరిధిలో లేదని తెలియజేశారు మరొక ప్రశ్నకు గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరగా ఈ అంశంపై గౌరవ జిల్లా కలెక్టర్ గారికి నివేదికలు సమర్పిస్తామని తెలియజేశారు గ్రామ ప్రజలు ఈ గ్రామంలో ఒక ఆశ వర్కర్ నియమించాలని తెలియజేశారు ఈ అంశాన్ని కూడా గౌరవ జిల్లా కలెక్టర్ ఈ గ్రామం ఎదుర్కొంటున్నటువంటి ప్రధాన సమస్యలపై నివేదికలు అందజేస్తామని గ్రామపంచాయతీ నుండి కావలసిన సహాయ సహకారాలు అన్ని అందజేస్తామని తెలియజేశారు ప్రధానంగా ఈ వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగినది పిల్లలను చదివించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుటకు అందరి సహాయ సహకారాలు అందజేయాలని తెలియజేసినారు గ్రామంలో నాలుగు సోలార్ లైట్లు పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేశారని వాటిలో మూడు సోలార్ లైట్లు వెలగడం లేదని గ్రామ ప్రజలు తెలియజేశారు ఈ అంశంపై పంచాయతీ కార్యదర్శి సోలార్ లైట్లు రిపేర్ చేపించి వెలిగే విధంగా ఏర్పాటు చేయాలని తెలియజేశారు ప్రధానంగా గ్రామస్తులు ఈ నీరు తాగటం వలన ఏమైనా సమస్యలు ఎప్పుడైనా ఏర్పడ్డాయా అనారోగ్యం పాలైనారా అని అడిగినప్పుడు ఇప్పటివరకు అలాంటి దాఖలాలు లేవని ఈ నీరు గత 15 సంవత్సరాలుగా తాగుతున్నామని ఒక గ్లాసు మీరు కూడా తాగమని మండల పంచాయతీ అధికారి అందజేశారు వారి మాటలను విన్న మండల పంచాయతీ అధికారి బత్తిన శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి సతీష్ ఆ నీటిని తాగినారు ఆ నీటిని వడపోసుకుని కాచి చల్లార్చిన తర్వాత ఆ నీరు తాగాలని గ్రామ ప్రజలకు సూచించడం జరిగింది ఎలాంటి అవసరాలు ఏర్పడిన వెంటనే పంచాయతీ కార్యదర్శి తెలియజేయాలని ఒకవేళ నీటి ఎంత ఏర్పడిన యెడల గ్రామ ప్రజలందరూ మండల కేంద్రానికి లేదా గ్రామ పంచాయతీకి దగ్గరలో నివాసాలు ఏర్పాటు చేసుకోవాలని కోరినారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఇటీవల అటవీ శాఖ వారు సొంతగా నిర్మాణం చేపట్టినటువంటి రెండు గృహాలను అటవీ శాఖ వారు కూల్చివేయడం జరిగిందని ఆ గృహాలను సందర్శించారు

## తన బోధనలతో జనులకు సన్మార్గాన్ని చూపింది సద్గురు సాయినాథుడు.

### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** తన బోధనలతో సర్వజను లకు సన్మార్గాన్ని చూపించిన మహనీయులు సద్గురు సాయినాథుడు అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. 132-జీడిమెట్ల డివిజన్ బ్యాంక్ కాలనీలోని శ్రీ సాయి సహిత హనుమాన్, శివలింగ దేవాలయంలో నిర్వహించిన సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్ర మానికి ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వమత సమానంగా బోధిస్తూ మనుషులందరూ మానవత్వాన్ని సన్మార్గాన్ని అవలంబించాలని హితబోధ చేసినట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కాలే గణేష్, ఎల్లా గౌడ్, విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన కార్పొరేటర్.



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం జగద్గిరిగుట్ట పరిధిలో ఎం. ఎల్. ఎన్ గార్డెన్స్ లో దేవేందర్ నగర్ కట్ట మైసమ్మ బస్తి వాస్తవ్యులు రావుల శేషగిరి యువ సేన సభ్యులు శ్రీకాంత్, ప్రణవి వివాహ వేడుకలకు గాజుల రామారావు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంధ్యా రెడ్డి, ప్రసాద్, రావుల శేషగిరి యువసేన సభ్యులు భరత్, మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు దొంగలు అరెస్టు

**80 తులాల వెండి 20 తులాల బంగారం స్వాధీనం**

**ఇద్దరు దొంగలు పరారు**



**మణుగూరు ఏప్రిల్ 4 ( నినాదం న్యూస్) :** వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి ఇద్దరు దొంగలు పరారు అవుతుండగా వారిని వెంటాడు పట్టుకున్న మణుగూరు పోలీసులు వారి వద్ద నుంచి వెండి బంగారం ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. గురువారం సాయంత్రం మణుగూరు పోలీసులు పూలకు సెంటర్లో వాహనాలు తనిఖీ చేస్తుండగా మణుగూరు కు చెందిన గంటా ప్రవీణ్ ఊట్ల రాము మణుగూరు ప్రాంతం చెందిన ఇద్దరు యువకులు పోలీసులను చూసి పారిపోతుండగా మణుగూరు ఎస్సై రాజేష్ తన సిబ్బంది కలిసి వెంటాడు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 25 తులాల బం గారం 80 తులాల వెండి నగలను స్వాధీనం చేసుకున్నట్లు మణు గూరు సిఐ సతీష్ కుమార్ తెలిపారు. ఈ ఇద్దరు వ్యక్తులు 15 దొంగ తనం కేసుల్లో జైలు శిక్ష కూడా అనుభవించి ఉన్నారని సిఐ తెలిపారు. వీళ్ళిద్దరూ జైలు నుంచి బెయిల్ పై విడుదలై జులాయిగా తిరుగుతూ దొంగతనాలు చేస్తూ కాలం గడిపే వారిని సిఐ తెలిపారు. వీరికి తోడు మధు సాగర్ అనే ఇద్దరు యువకులు పరార్ లో ఉన్నట్టు పోలీసులు తెలిపారు వాళ్ల కోసం రెండు బృందాలు ఏర్పాటు చేశామని త్వరలో వారిని కూడా పట్టుకుంటామని సిఐ తెలిపారు

# పెద్దపల్లి పార్లమెంట్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం

### కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్



**గోదావరిఖని ఏప్రిల్ 04 (నినాదం న్యూస్)** రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట పరిధిలోని అడవిలో ఉపాధి హామీ పనులు చేస్తున్న అక్కలను కలిసి ఎండ తీవ్రతను పరిగణలోకి తీసుకొని ఉడతా భక్తి సహాయంగా మజ్జిగ పంపిణీ చేసిన అనంతరం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ ఉపాధి హామీ అక్కలతో మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో రాజ్ ఠాకూర్ అన్నను ఏ విధంగా భారీ మెజార్టీతో గెలిపించారు అదేవిధంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో కాక వెంకట స్వామి రాజకీయ వారసుడు వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ ని కూడా భారీ మెజార్టీతో గెలిపించాలని సవినయంగా కోరారు అనంతరం ప్రతి ఒక్కరికి మజ్జిగ పంపిణీ చేసి రాష్ట్రంలో ఏవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావడానికి సహకరించారో కేంద్రంలో కూడా తెలంగాణ ఇచ్చిన త్యాగాల కుటుంబం సోనియమ్మ కుటుంబం కేంద్ర ప్రభుత్వంలో ఉంటే రాహుల్ గాంధీ ప్రధాని అయితే ప్రతి ఒక్క పేదోడి ఇంటిలో వెలుగులు నిండుతాయని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాల్సిన అవసరం ఉందని చేతులు జోడించి సవినయంగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓపిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ తో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు కుమార్ గౌడ్ కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె రవీందర్ యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఊరేటి మహేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమనవేని కుమార్ కొమ్ము రమేష్ యాదవ్ తమ్మనవేని మధు ఊరేటి సాయి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారులి

# రంజాన్ అంటేనే త్యాగానికి ప్రతీక : ఎమ్మెల్యే



**మహేశ్వరం, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** రంజాన్ అంటేనే త్యాగానికి ప్రతీక అని మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గురువారం నియోజకవర్గం సైదాబాద్ డివిజన్ పరిధిలోని అస్మాన్ ఘడ్ సైదాబాద్ గాంధీనగర్ పలు కాలనీలలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో కాలనీ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మలక్ పేట్ నియోజకవర్గం కార్పొరేటర్లు ముస్లిం సోదరులు స్థానిక నాయకులు స్థానిక అవార్డు మెంబర్ నరసింహతో కలిసి సైదాబాద్ పరిధిలోని జామా మసీద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. రంజాన్ సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు అత్యంత కఠిన నియమ నిబంధనలతో రంజాన్ జరుపుకోవడం అభినందనీయమన్నారు. నెలరోజుల పాటు కఠిన ఉప వాస దీక్షతో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు చేయడం రంజాన్ మాసం గొప్పదనం అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఐఎం అధ్యక్షులు అభిమానులు కార్యకర్తలు పెద్దలు స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు... బందేనా..?



**కోదాడ,ఏప్రిల్ 4(నినాదం న్యూస్) :** రంజాన్ మాసం వచ్చిందంటే మసీదుల వద్ద ఇఫ్తార్ విందుల సందడి నెలకొంటుంది. ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడమనేది రాజకీయ పార్టీల వారు ఆనవాయితీగా భావిస్తారు. ప్రతి సంవత్సరం అధికార, ప్రతిపక్ష పార్టీలు ఇఫ్తార్ విందు ఇచ్చేందుకు పోటీ పడేవి. ఇఫ్తార్ విందుకు హాజరైన నేతలు.. ముస్లింలకు ఖర్జూరం తినిపిస్తూ ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపేవారు. ఘుమఘుమలాడే మాంసాహార వంటకాలతో విందు భోజనం తినిపించేవారు. పుణ్యకార్యంగా భావించి దగ్గరుండి పర్యవేక్షించేవారు. అయితే ఈ ఏడాది అలాంటి సందడే కనిపించడం లేదు.

**జిల్లాలో అక్కడక్కడ మాత్రమే హడావుడి...**

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇఫ్తార్ విందులకు ప్రాధాన్యత ఏర్పడింది. రాజకీయ పార్టీలు ముస్లింలను ప్రసన్నం చేసుకునేందుకు ఇఫ్తార్ విందులను వేదికగా చేసుకుంటారు. ఎన్నికల సమయంలో పోటాపోటీగా ఇచ్చే ఇఫ్తార్ విందులు ఈ సారి కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో అక్కడక్కడ మాత్రమే కొంతమేర కనిపిస్తున్నాయి. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అక్కడక్కడా పాల్గొనడం మినహా ఇతర నియోజకవర్గాల్లో ఎక్కడా రాజకీయ నేతలు కనిపించడం లేదు. రంజాన్ ఉపవాసాలకు ఇంకా ఏడు రోజులే. సమయం ఉండగా ఈసారి రాజకీయ పార్టీల ఇఫ్తార్ విందులు లేనట్లేనని చర్చించుకుంటున్నారు. ఇక పోతే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అయితే ఓటమి నుంచి ఇంకా కోలుకున్నట్టు లేదు. కోదాడ, హుజూర్నగర్ ,సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో ఇఫ్తార్ విందులతో సందడి చేసే ఆ పార్టీ నాయకులు ఈసారి దూరంగా ఉంటున్నట్టు కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**ప్రతి ఏడాది ఇఫ్తార్లతో..**

తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ప్రతిఏటా రంజాన్ మాసంలో ప్రభుత్వం తరుపున ఇఫ్తార్ విందులు ఇవ్వటం అనవాయితీగా వస్తోంది. కరోనా ఆంక్షలప్పుడు మినహా మిగిలిన సంవత్సరాల్లో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేశారు. ముస్లిం జనాభా ఆధారం గా ప్రతి నియోజకవర్గానికి మూడుచోట్ల ఈ విందులు ఏర్పాటు చేసేవారు. నియోజకవర్గాలకు రూ.3 లక్షలు చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసేది. దీంతో ప్రభుత్వం ఇస్తున్న ఇఫ్తార్ విందులకు ముస్లింలు రాజకీయాలకు అతీతంగా అందరూ హాజరయ్యేవారు.

**రంజాన్ తోఫా కూడా లేదు..**

ప్రతి ఏడాది ముస్లింలకు రంజాన్ తోఫా కింద ప్రభుత్వం ఒక చీర, పంజాబీ డ్రెస్, లాల్చీ, పైజామా అందించేది. ఈ సారి అది కూడా ఇవ్వడం లేదు. నూతన వస్త్రాలు వస్తాయనే ఆశతో పేద ముస్లింలు మసీదుల చుట్టూ తిరిగి నిరాశగా వెనుదిరుగుతున్నారు. ఈ సారి కొత్త ప్రభుత్వం కొలువు దీరడంతో దీనిపై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని తెలిసింది.

## బీజేపీ మండలాధ్యక్షుల నియామకం

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 4 ( నినాదం న్యూస్):**
మంథని, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల్లోని వివిధ మండలాలకు నూతన అధ్యక్షులను నియమించినట్లు బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చంద్రు పట్ల సునీల్ రెడ్డి గురువారం తెలిపారు.మంథని పట్టణానికి అధ్యక్షునిగా సబ్బని సంతోష్, మంథని మండల అధ్యక్షునిగా వీరవేన రాజేందర్, జంగపల్లి అజయ్( కమాన్పూర్) , మలుమూరి శ్రీనివాస్,(రామగిరి) బిరుదు గట్టయ్య,(ముత్తారం) ముడతనపల్లి ప్రభాకర్(మల్హర్ రావు) బండం మల్లారెడ్డి( కాటారం) మేడిపల్లి పూర్ణ చందర్, (మహాముత్తారం)ఆకుల శ్రీధర్( మహా దేవ్ పూర్) కోయాల్కర్ నిరంజన్ (పలిమెల) నియమితులయ్యారు.పెద్దపల్లి నియోజకవర్గంలో పెద్దపల్లి టౌన్ అధ్యక్షునిగా కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్,(పెద్దపల్లి)కూకట్ల నాగరాజు, (సుల్తానాబాద్ టౌన్) వేల్పుల రాజన్న (సుల్తానాబాద్) కారెంగుల శ్రీనివాస్(ఓదెల)చిలువేరు సంపత్(కాల్వశ్రీరాంపూర్ )కోదాటి రమణరావు(ఎలిగేడు) కొప్పుల మహేష్ (జూలపల్లి) లను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి తెలిపారు. ఈ నియామకం తక్షణమే అమలు అవుతుందని పేర్కొన్నారు

## రమేష్ నగర్ కిరాణా షాపుల్లో నిషిద్ధ ప్లాస్టిక్ స్వాధీనం



**గోదావరిఖని ఏప్రిల్ 04 (నినాదం న్యూస్):** రామగుండం నగర పాలక సంస్థ అధికారులు గురువారం రమేష్ నగర్ లోని కిరాణా షాపుల్లో తనిఖీలు నిర్వహించి నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలలో నగర పాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్ కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ అంబేద్కర్ కాలనీలో ఘనంగా పోచమ్మ బోనాలు.



**సుల్తానాబాద్, ఏప్రిల్ 04 (నినాదం న్యూస్):**
ప్రతి సంవత్సరం ఉగాది పండుగను పురస్కరిం చుకొని ఆనవాయితీగా జరిపే పోచమ్మ బోనాల ను గురువారం అంబేద్కర్ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు సుల్తానాబాద్ మం డలం నారాయణపూర్ అంబేద్కర్ కాలనీలో ఇం టికో బోనంతో బైండ్ల పూజారుల డప్పు చప్పుళ్ల మధ్య ఆటపాటలతో మహిళలు పెద్ద ఎత్తున పోచ మ్మ దేవాలయానికి చేరుకుని బోనాలు చె ల్లించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరు సుఖశాంతులతో వర్ధిల్లాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. ఈ కా ర్యక్రమంలో అంబేద్కర్ కాలనీ పెద్దలు కాలనీవా సులు పలువురు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న వైస్ ఎంపీపీ..!!!

**గోదావరిఖని ఏప్రిల్ 04 (నినాదం న్యూస్)** పెద్దపెల్లి జిల్లా అంతర్గాం మండల వైస్ ఎంపీపీ మట లక్ష్మి మహేందర్ రెడ్డి, పలు ఏరియాలలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. వీరి వెంట గోలి వాడ సర్పంచ్ ధరణి రాజేష్ దంపతులు,, జర్నలిస్ట్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# షీ టీం పనితనానికి అరుదైన గౌరవం..!





**గోదావరిఖని ఏప్రిల్ 04 (నినాదం న్యూస్):** మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని, మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ అన్నారు. గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ ప్రధాన కార్యాలయంలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల షీ టీంల సభ్యుల పని తనానికి గౌరవంగా సీపీ తన కార్యాలయం లో కూర్చోపెట్టి కాఫీ విత్ షీ టీం మెంబర్స్ ప్రోగ్రాం నిర్వహించి పని తీరు అభినదించి వారు మహిళల, విద్యార్థుల రక్షణ కోసం చేస్తున్న చర్యలు, అవగాహన కార్యక్రమాలు, భవిష్యత్తు లో మహిళల రక్షణ కి చేయవలసిన కార్యక్రమాలు పై సీపీ సమీక్ష సమావేశం నిర్వహించి వారితో మాట్లాడారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మహిళలు సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్త గా ఉండాలన్నారు. ఆకతాయిలు మహిళలను, విధ్యార్ధినిలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, యువతులు ఏలాంటి సమస్యలు ఉన్నా ఎవరూ మౌనం ఉండకుండా నేరుగా షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలి. డయల్ 100 లేదా రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700 కు లేదా నేరుగా షీ టీమ్స్‌కు కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విటర్ వేదికల మీదుగా కూడా ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం అని సీపీ తెలిపారు. షీ టీం సభ్యులకు సీపీ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది. ఈ సంవత్సరం నుండి కమీషనరేట్ పరిధిలో 205 అవగాహనా సదస్సులు, 690 హాట్ స్పాట్స్ విజిట్, ఈవ్ టిసింగ్ పాల్పడుతున్న 22 మంది ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. 18 ఫిర్యాదులు రాగా 04 ఎఫ్ ఐ ఆర్ కేసులు, 11 ఈ-పెట్టీ కేసులు నమోదు చేవామన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులను ఇబ్బందిలకు గురి చేస్తున్న 22 మంది ని రెడ్ హ్యాండెడ్గా పట్టుకొని వారి వద్ద నుండి 10 బైక్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది అందులో 13 మంది మైనర్లు ఉండగా వారి తల్లితండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, పెద్దపెల్లి షీ టీం ఇన్చార్జి ఎస్ఐ రాజేంద్రప్రసాద్ మంచిర్యాల షీ టీం ఎస్ఐ హైమా, పెద్దపెల్లి మంచిర్యాల జిల్లాల షీ టీం సభ్యులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

## బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ప్రచారం



**మంచిర్యాల ప్రతినిధి ఎప్రిల్ 4 (నినాదం న్యూస్):** భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి దిశలో ముందుకు సాగాలంటే బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని పెద్దపల్లి పార్లమెంటు బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూరు మండలంలో పెద్దపల్లి బిజెపి ఎంపి అభ్యర్థి, బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ల ఆధ్వర్యంలో స్థానిక ఐబి చౌరస్తాలో ప్రతీ దారులను బుధవారం రాత్రి సంతలోని వ్యాపారస్తులను కలిసి కేంద్రంలో బిజెపి చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధాని కావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అదెవిధంగా పెద్దపల్లి పార్లమెంట్ లో ఎంపి స్థానానికి ఈసారి బిజెపి కె అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశం అన్నివిధాల ఆర్థికంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందంటే బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వల్లనే సాధ్యమైందని అన్నారు. ఒక దేశం ఆర్థికంగా ఎదగాలంటే రైలు, రోడ్డు రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉన్నప్పుడే సాధ్యపడుతుందని, అందుకే పిఎం తనదైన శైలిలో ఈ రెండు వ్యవస్థలను ఎంతో మెరుగుపరిచి ప్రజలకు అందుబాటులో ఉంచిన గొప్ప నాయకుడని అన్నారు. అంతేకాకుండా ప్రపంచ దేశాలలో భారతదేశం రక్షణ వ్యవస్థలోను అత్యంత శక్తివంత దేశంగా ఉందని నిరూపించిన మహనీయుడు మోడీ అని అన్నారు. అనంతరం పార్టీలో నూతనంగా 50మంది బిజెపిలో చేరగా వారికి బిజెపి జిల్లా అధ్యక్షులు, ఎంపి అభ్యర్థి శ్రీనివాస్ లు పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ అమ్మాయి స్వదేశీ అబ్బాయితో సాంప్రదాయ వివాహం



**మంచిర్యాల ప్రతినిధి ఎప్రిల్ 4 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి గ్రామానికి చెందిన రాజు లండన్ కి చెందిన డయానా అనే యువతిని బుధవారం వివాహమాడారు. బెల్లంపల్లి పట్టణంలోని ఓ కల్యాణమండపంలో హిందు సాంప్రదాయం ప్రకారం వేదమంత్రోచ్చరనాలతో ఇద్దరు ఒక్కటయ్యారు. అయితే రాజు గత మూడేళ్లుగా లండన్ లో వ్యాపారం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనకు డయానాతో ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. భారతదేశ సాంప్రదాయబద్ధంగా పెళ్లి చేసుకోవాలని ఆమె కోరగా ఆమె కోరిక మేరకు స్థానిక ఆచారం ప్రకారం పెద్దలు వారిరువురి వివాహం వైభవోపేతంగా జరిపించారు. కొన్ని అనివార్య కారణాల వలన లండన్ దేశం నుండి వధువు తల్లిదండ్రులు బెల్లంపల్లిలో జరిగే తమ కూతురు వివాహానికి వారు హాజరు కాలేకపోయారు. దీంతో రాజు సమీప బంధువులైన బెల్లంపల్లికి చెందిన వెంకటేశ్, లావణ్య దంపతులు కన్యాదానం చేశారు.

## కదంబపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సుల్తానాబాద్, ఏప్రిల్ 04 (నినాదం న్యూస్):** కదంబపూర్ ఐకెపి సొసైటీ నిర్వహణలో ధాన్యం కనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ మేరకు సుల్తానాబాద్ మండలం కదంబపూర్ గ్రామంలో పిఎసిఎస్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో ఐకెపి సొ సైటీ నిర్వహణలో ఏర్పాటు చేసిన ధాన్యం కను గోలు కేంద్రా న్ని గోస్కుల సదయ్య,హమాలీ కా ర్మికులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కలెక్టర్ ఆదేశాల మేరకు సొసైటీ సిబ్బంది, ప్రజలు, రైతులతో వరి ధాన్యం కొను గోలు కేం ద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గోస్కుల సదయ్యతో పాటు హమాలీ కార్మి కులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## నంది అవార్డు గ్రహీత కత్తెరమళ్ళని సన్మానించిన తోటి టెన్త్ క్లాస్ బ్యాచ్ మేట్స్



**గోదావరిఖని ఏప్రిల్ 04 (నినాదం న్యూస్ ):** పెద్దపెల్లి జిల్లాపెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం సోమనపల్లి గ్రామానికి కి చెందిన కత్తెర మల్ల రాజలింగం శిఖర ఆర్ట్స్ నంది అవార్డు ఈ మధ్యకాలంలో స్వీకరించారు. రాజేశ్వరి చేవత్ ట్రస్ట్ చైర్మన్ కత్తెరమళ్ళ రాజలింగం. ఈ మేరకు సోమవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో నంది అవార్డు విశిష్ట అతిథి దైవజ్ఞ శర్మ చేతులు మీదుగా సేకరించిన విషయం తెలుసుకున్న తోటి టెన్త్ క్లాస్ బ్యాచ్ మేట్స్ గురువారం ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతన మానపల్లి బురేపల్లి గ్రామంలో పెంచికలపేట మండలం, కొండపల్లి గ్రామంలో మరొకరిపై దాడి చేసి ఏనుగు చంపిన విషయం తెలిసిందే, 24 గంటల వ్యవధిలో ఇద్దరు ఏనుగు దాడిలో మరణించారు. పెంచికలపేట దహగామ్, చింతన మానేపల్లి, బెజ్జూరు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ కోరారు. ఎవరు కూడా ఒంటరిగా చేనులు పోలాల వైపు వెళ్లరాదని అన్నారు. ఒంటరిగా ఇళ్ల నుండి బయటకు రారాదని సూచించారు. అటవీశాఖ అధికారుల సమన్వయంతో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఏనుగు జాడను గుర్తించాడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు భయాందోళనకు గురికావాల్సి అవసరం లేదని అన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏనుగు జాడ ఎవరైనా గుర్తిస్తే వెంటనే పోలీస్ శాఖ వారికి లేదా అటవీ శాఖ వారికి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## ఏనుగు దాడిలో మరణించిన కుటుంబాలకు పరామర్శ

**సిర్పూర్, ఏప్రిల్ 04(నినాదం న్యూస్) :** సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండలంలోని బూరేపల్లి గ్రామంలో నిన్న సాయంత్రం ఏనుగు దాడిలో మరణించిన అల్లూరి శంకర్ కుటుంబాన్ని సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు గురువారం పరామర్శించారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీశాఖ అధికారుల సమన్వయ లోపంతో కాగజ్ నగర్ అటవీ డివిజన్ లో రెండు నిండు ప్రాణాలను ఏనుగు బలిగొన్నదని అన్నారు. మహారాష్ట్ర మాదిరిగా చనిపోయిన కుటుంబాలకు 20 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు.

# నాటక రంగ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా

## -ఎమ్మెల్యే బత్తుల



**మిర్యాలగూడ, ఏప్రిల్ 4(నినాదం న్యూస్):** నాటక రంగ అభివృద్ధికి, ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందేందుకు తన వంతు కృషి చేస్తానని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. గత వారం రోజులుగా మినీ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ మరియు మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నిర్వహించు పద్య పౌరాణిక సాంఘిక నందినీ నాటకోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మినీ రవీంద్ర భారతిని ప్రారంభించడం నా అదృష్టం గా భావిస్తున్నానని,కొన్ని కొన్ని సమస్యలు అవి వ్యక్తిగతంగా కావచ్చు సమాజపరంగా కావచ్చు వాటి పరిష్కారానికి నాటకాల ద్వారా పరిష్కారం లభిస్తుందని నా అభిప్రాయమని అన్నారు.తనకు కూడా కలలపై కొంత అవగాహన ఉన్నదని,రాజకీయాలే ఒక పెద్ద నాటకం గా అభివర్ణించారు.కళాకారులకు నా వంతుగా సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందజేస్తానని హామీ ఇచ్చారు.కళాభారతిలోని సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చేస్తాను. నేటి కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్రాలకు చెందిన కళాకారులకు అవార్డులను అందజేయడం సన్మానించడం తో ధన్యునిగా భావిస్తున్నానన్నారు. ముందుగా ఆరవ రోజు గురువారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ సంగనభట్ల నరసయ్య, సీనియర్ రంగస్థలం నటులు నూకల జానకి రాములు ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతిని వెలిగించి నాటకోత్సవాన్ని ప్రారంభించారు.ఉదయం 10 గం.లకు టి కృష్ణ ఆర్ట్స్ థియేటర్, మిట్టపాలెం, పల్నాడు జిల్లా వారిచే లిప్రేమించే వయసేన?లి సాంఘిక నాటిక 11గం.లకు అరవింద ఆర్ట్స్, తాడేపల్లి, గుంటూరు జిల్లా వారిచే లిజరుగుతున్న కథలి సాంఘిక నాటిక ను చివరిగా ప్రదర్శించారు. ముగింపు సందర్భంగా నిర్వాహకులు మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం న్యాయ నిర్ణేతలు ప్రకటించిన ఫలితాలలో ఉత్తమ ప్రథమ బహుమతి పొందిన సాంఘిక నాటిక నాన్న నేను వచ్చేస్తా.పద్య నాటిక ప్రథమ బహుమతి మాధవ వర్మ పద్య నాటకం.లు గెలుచుకున్నాయి. వీటితోపాటు సాంఘిక, పద్య నాటికలలో ద్వితీయ, తృతీయ బహుమతులతో బాటు ప్రోత్సాహక బహుమతులతో బాటు, ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి నగదు ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ముగింపు కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, దేశిడి శేఖర్ రెడ్డి, స్కైలాబ్ నాయక్ లు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు, అధ్యక్ష కార్యదర్శులు భుజంగరావు పులి కృష్ణమూర్తి శర్మ, గ్యార సాయిలు, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, చంద్రశేఖర్ రావు జానకిరామ శర్మ,. ఇనాయతుల్లా, దుర్గి శ్రీనివాస్ శర్మ, పరిమి రామావతారం మామిడాల ఉపేందర్, బాబురావు, బాపనయ్య, రాఘవయ్య, పయ్యావుల శ్రీనివాసరావు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌ని సందర్శించిన బిజెపి నాయకులు

**-ప్రభుత్వం వెంటనే ఐకెపి కేంద్రాల ద్వారా వడ్ల కొనుగోలు ప్రారంభించాలి.**

**-బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్**



**జమ్మికుంట ఏప్రిల్ 4:(నినాదం న్యూస్):**
జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ ను గురువారం బిజెపి జమ్మి కుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర లభించడం లేదని ఆయన అన్నారు. కొన్ని చోట్ల సరైన సమయంలో సాగుకు నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోయాయని ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టం జరిగిందని పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ.10 వేలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంతవరకు పరిహారం అందలేదని వెంటనే పరిహారం అందించి రైతులకు ఉపశమనం కలిగించాలని ఆయన డిమాండ్ చేశారు.ఒక్కో ఎకరాకు రూ.20 నుండి రూ.30 వేల వరకు పెట్టుబడి ఖర్చులవుతున్నందున ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల పరిహారం రైతులకు ఏమాత్రం సరిపోదని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.అట్లాగే యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్ల ప్రారంభమైనందున తక్షణమే పూర్తి స్థాయిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించ దంతోపాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించాలి. ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలి. ప్రతి ఏటా తాలు, తేమ, తరుగు పేరుతో క్వింటాలుకు 4 నుండి 6 కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారు. మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినందున వెంటనే ఆ మేరకు కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలి. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్ ను ఏర్పాటు చేయాలి. సమగ్ర పంటల బీమాన అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలి. కొత్త సాగు విధానంతోపాటు పంటల సమగ్ర ప్రణాళికను విడుదల చేయాలి. అదేవిధంగా లాబర్ది సంపర్క్ అభియాన్ మైక్రో డొనేషన్ కార్యక్రమాన్ని 30 వార్డులో నిర్వహించడం జరిగినది కార్యక్రమాన్ని ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, పల్లపు రవి, కైలాష్ కోటి గణేష్, మేక సుధాకర్ రెడ్డి, కొమ్ము అశోక్, మోతే స్వామి, ఇటుకల సరూప, తుడి రవిచంద్ర, రెడ్డి, ఠాగూర్ రాకేష్, బూరుగుపల్లి రామ్, రాచపల్లి ప్రశాంత్, ఎర్ర వెంకటేష్, ఇల్లందుల శ్రీనివాస్, వేముల జగన్, మైస భాగ్య, కనమల లక్ష్మి, కేశ సరూప, శివర్తి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# బండ రాళ్లను మాయం చేస్తున్న మాయగాడి పై చర్యలు ఏవి ?

**- అదనపు కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు**

**- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఎస్ ఆర్ ఎస్ పి అధికారులు**

**తుంగతుర్తి,ఏప్రిల్ 4(నినాదం న్యూస్):** నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి ఎస్ ఆర్ ఎస్ పి కాలువ వెంట బండ రాళ్ళని అక్రమంగా తరలిస్తున్న అక్రమార్కుల పై చర్యలు ఏవి అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.బుధవారం పత్రికలలో వచ్చిన కథనాలపై అదనపు కలెక్టర్ సంబంధిత ఎస్సారెస్పీ ఈఈ విజయ్ కుమార్ కి ఫోన్ లైన్ లో అక్రమానికి పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి హిటాచీ సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఎస్సారెస్పీ ఈఈ విజయ్ కుమార్ కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజా సంపదను అక్రమార్కులు కొల్లగొడుతుంటే కాపాడవలసిన ఎస్సారెస్పీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో పెద్ద మొత్తంలో మామూలు అంది ఉంటాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఎస్సారెస్పీ కాలువల వెంట అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారని అన్నారు.ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమానికి పాల్పాడిన కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**ఎస్సారెస్పీ ఈఈ వివరణ**

ఎస్ ఆర్ ఎస్ పి ఈ ఈ విజయ్ కుమార్ ను పోన్లైన్లో వివరణ కోరగా ఈటాచి బండ్లను అక్కడ నుంచి పంపి వేస్తున్నామని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్



**జమ్మికుంట ఏప్రిల్ 4(నినాదం న్యూస్):**
జమ్మికుంట మండలంలోని విలాసాగర్, బిజిగిరి షరీఫ్ గ్రామాలలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్ ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలు చేస్తున్న పనుల వివరాలను కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలను కూలీలకు చెల్లిస్తున్న కూలీ డబ్బుల చెల్లింపుల వివరాలను కూలీలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కే. భీమేశ్, ఏపీఓ కృష్ణ , ఎంపిఓ సతీష్ కుమార్, ఏపిఓ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు

**కరీంనగర్, ఏప్రిల్ 4(నినాదం న్యూస్ ):**
మానకొండూర్ మండలం ముంజపల్లి గ్రామంలో కేవిఆర్ ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తిని నర్సయ్య గౌడ్ కూతురు వివాహ వేడుకలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన, బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణారావు ఈ రోజు కరీంనగర్ జిల్లా లో జరిగిన పలు వివాహ వేడుకలలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణారావు పాల్గొన్నారు.

# రైలు నుండి కింద పడి యువకుడు మృతి

**జమ్మికుంట ఏప్రిల్ 4:(నినాదం న్యూస్):**
రైలు నుండి కింద పడి రాజ్ కుమార్ (18) అనే బాలుడు మృతి చెందినట్లు రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి ప్రకటనలో తెలిపారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం కోటవ్ గ్రామము ఛత్ర జిల్లా ఝూర?ండ్ రాష్ట్రంకు చెందిన రాజ్ కుమార్ (18) అనే బాలుడు హైద్రాబాద్ లో కూలీ చేసేవాడు. తన స్వగ్రామానికి వెళ్లడాని బుధవారం రాత్రి సికింద్రాబాద్ లో పాట్నా స్పెషల్ ట్రైన్ ఎక్కి రాంచి కి ప్రయాణము చేయుచుండగా ఉప్పల్ – జమ్మికుంట రైల్వే స్టేషన్ ల మధ్య బహుశా ప్రమాదవశాత్తు అట్టి ట్రైన్ నుండి కింద పడటం వలన గాని లేదా ఏదైన ఇతర కారణం వలన గాని చనిపోయి ఉండవచ్చునని తెలిపారు. మృతుని తల్లిదండ్రులు రావడానికి శవాన్ని జమ్మికుంట గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ లో భద్రపరిచినట్లు తెలిపారు. రామగుండం ప్రభుత్వ హెడ్ కానిస్టేబుల్ జి.తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# భారీ ఎండు గంజాయి పట్టివేత.. నిందితుడిని రిమాండ్‌కు తరలింపు



**పరకాల ఏప్రిల్4 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే పార్లమెంటు ఎన్నికల దృశ్య నేర నియంత్రణలో భాగంగా ఎక్సైజ్ డి ఓ ఈ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు అక్రమంగా ఎండు గంజాయి తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఉమ్మడి జిల్లా వరంగల్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు ఆధ్వర్యంలో హైదరాబాద్ స్టేట్ టాస్క్ ఫోర్స్ వరంగల్ ఏసీ ఎన్ఫోర్స్మెంట్ మరియు పరకాల ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది. బుధవారం సాయంత్రం గూడెపాడు జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఎర్టిగా వాహనంలో ముంబాయికి చెందిన శుభం పాల్ రాజ్ కుమార్ ఆంధ్ర ఒరిస్సా బార్డర్ నుండి తరలిస్తున్న 43 కిలోల ఎండు గంజాయి తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని సుమారు 10 లక్షల 75 వేల రూపాయలు విలువ చేస్తుందని ఎక్సైజ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు మీడియా ముఖంగా తెలిపారు. ఎండు గంజాయి మరియు రవాణాకు వాడిన కారు నిందితుడి వద్ద ఉన్న మొబైల్ స్వాధీనం చేసుకొని పరకాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ కు తరలించి వాహనాన్ని గంజాయిని సీట్ చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలియజేశారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిఐలు తాతాజీ. నాగేశ్వరరావు .వెంకటేశ్వర్లు. ఎక్సైజ్ ఎస్సైలు రజిత రెడ్డి .శివకృష్ణ .సులోచన .మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని కూలిన స్తంభం

## -డ్రైవర్ నిర్లక్ష్యమే కారణం అంటున్న గ్రామస్తులు



**తుంగతుర్తి ఏప్రిల్ 4(నినాదం న్యూస్):** ట్రాక్టర్ ఢీ కొని విద్యుత్ డూమ్ లైట్లు,సీసీ కెమెరాలు కలిగి ఉన్న స్తంభం విరిగిన ఘటనలో పెను ప్రమాదం తప్పింది.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలోని బుదవారం మైనర్ డ్రైవర్ బుర్ర శ్రీనాథ్ నిర్లక్ష్యంగా ట్రాక్టర్‌ను అతివేగంతో నడపడంతో విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టాడని దీంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విరిగి పడి ఉన్న స్థంభాన్ని గ్రామ సిబ్బందుల సహాయంతో పక్కకు తొలగించారు.

# తాళాలు వేసిన ఇల్లే టార్గెట్‌గా వరస చోరీలు



**అల్వాల్, ఏప్రిల్ 4 ( నినాదం న్యూస్)** అల్వాల్ లో వరుసగా దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి. తాళాలు వేసిన వెళ్లే టార్గెట్గా చోరీలకు పాల్పడ్డారు. అల్వాల్లో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అల్వాల్ లోని మచ్చ బొల్లారం కమ్మర్ ఖాన్ విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి భార్య కుమార్తె కలిసి ఉంటున్నారు. ఈనెల1 తేదీన ఇంటికి తాళం వేసి మలక్పేట్ లోని బంధువుల ఇంటికి వెళ్లాడు. మంగళవారం సాయంత్రం ఇంటికి తిరిగి రాగ ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. చోరి జరిగిందని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు తులాల బంగారం నగలు. 30 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. ప్రధాన దారానికి ఉన్న తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించిన ఆనవాళ్లు ఉన్నాయి. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## పరకాల పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



**పరకాల ఏప్రిల్ 4 (నినాదం న్యూస్) :** పరకాల పోలీస్ స్టేషన్ పరిధి పరకాల, నడికుడ మండలాల్లో గల రౌడీషీటర్లకు సీఐ రవి రాజా పోలీస్ స్టేషన్ కు పిలిచి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో సిఐ మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని, ఎలక్షన్ సమయంలో ఎలాంటి నేరాలకు పాల్పడదని సత్ప్రవర్తనతోనే కలిగి ఉండాలనిసూచించడం జరిగింది.ఎవరైనా పాల్పడినట్లు తెలిస్తే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ తో పాటు ఎస్ఐ రమేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే

**కేసముద్రం ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):**




కేసముద్రం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకుడు బైరు రాజకుమార్ కుమార్తె వివహనికి కేసముద్రం లోని హరిహర ఫంక్షన్ హాల్ లో నూతన వధూవరులను పల్లవి నరేష్ ఆశీర్వదించిన మహబూబాబాద్ డాక్టర్ భూక్య మురళి నాయక్ వెంట జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అంబాటి మహేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు రావుల మురళి, యువ నాయకులు తరాల వీరేష్ యాదవ్, తరాల వెంకన్న, విక్కీ, కేసముద్రం మండల నాయకులు జిల్లా సీనియర్ నాయకులు గ్రామ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో టౌన్ డివిజన్ అధ్యక్షుల సమావేశం



**కరీంనగర్, ఏప్రిల్ 4(నినాదం న్యూస్ ):** కరీంనగర్ జ్యోతినగర్ లోని డివిజన్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయములో అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ టౌన్ డివిజన్ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల గురించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల సంబంధించి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమాంలో టీపిసిసి సెక్రటరీ వైద్యుల అంజన్ కుమార్ డివిజన్ ఇంఛార్జ్ లు, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బ్లేడ్లతో కాకతీయ కళాతోరణం



**పరకాల ఏప్రిల్ 4 (నినాదం న్యూస్) :**
నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఓరుగల్లును పరిపాలించిన కాకతీయ మహారాజుల యొక్క ద్వారము అయిన కాకతీయ కళాతోరణం ను బ్లేడ్లతో అబ్రపరిచే విధంగా తయారు చేశాడు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేని కలిసిన కేసముద్రం మండల కాంగ్రెస్ నాయకులు

### -కేసముద్రం మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు



**కేసముద్రం ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):**
మహబూబాబాద్ నియోజవర్గం లోని ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుతన గృహ ప్రవేశం సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ ని మరపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు వారితోపాటు పట్టణ అధ్యక్షులు రావుల మురళి, సీనియర్ నాయకులు బండారు దయాకర్, స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, మాజీ ఉప్ప సర్పంచ్ బానోత్ వెంకన్న, తలపూసపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు